## మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె.

# తెలుగు (ప్రథమ భాష) (08)
# [Telugu (First Language) (08)]
## 10వ తరగతి (Std. X)

**Time : 3 Hours** | **Max. Marks : 80**

## కృత్య పత్రిక – స్వరూపము
## (Format of Activity sheet)

### విభాగము I : గద్య భాగము (అవగాహన, వ్యాకరణము మరియు స్వీయవ్యక్తీకరణ)

Q.1 (A) పరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు

గద్యము (130–150 పదములు)

(ఇ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు

(ఉ) వ్యాకరణ కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు)/ – 2 మార్కులు

శబ్దసంపత్తి కృత్యము (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు)

(ఋ) స్వీయవ్యక్తీకరణ (8–10 వాక్యములు) – 2 మార్కులు

మొత్తము – 8 మార్కులు

(B) పరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు

గద్యము (130–150 పదములు)

(ఇ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు

(ఉ) వ్యాకరణ కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు)/ – 2 మార్కులు

శబ్దసంపత్తి కృత్యము (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు)

(ఋ) స్వీయవ్యక్తీకరణ (8–10 వాక్యములు) – 2 మార్కులు

మొత్తము – 8 మార్కులు

(C) అపరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

అపరిచిత గద్యము (80-100 పదములు)

(ఇ) స్వీయవ్యక్తీకరణ : (8-10 వాక్యములు) - 2 మార్కులు

మొత్తము - 4 మార్కులు

## (విభాగము II : పద్య భాగము)

Q.2 (A) పరిచిత పద్యభాగము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

పద్యములు: (2 లేదా 3 పద్యాలు)

(ఇ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

(ఉ) శబ్దసంపత్తి కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) - 2 మార్కులు

(ఋ) సందేశము/భావార్థము/రసాస్వాదన/కావ్యసౌందర్యము (8-10 వాక్యములు) - 2 మార్కులు

మొత్తము - 8 మార్కులు

(B) పరిచిత పద్యభాగము:

(అ) అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

పద్యములు: (2 లేదా 3 పద్యాలు)

(ఇ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

(ఉ) శబ్దసంపత్తి కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) - 2 మార్కులు

(ఋ) సందేశము/భావార్థము/రసాస్వాదన/కావ్యసౌందర్యము (8-10 వాక్యములు) - 2 మార్కులు

మొత్తము - 8 మార్కులు

## (విభాగము III : ఉపవాచకము)

Q.3 పరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

గద్యము: (80-120 పదములు)

(ఇ) స్వీయవ్యక్తీకరణ (8-10 వ్యాకములు) - 2 మార్కులు

మొత్తము - 4 మార్కులు

## (విభాగము IV : వ్యాకరణము)

Q.4 (అ) సామాన్య/సంయుక్త వాక్యములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఇ) సంధులు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఉ) సమాసములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఋ) ఛందస్సు (గణవిభజన/ఉపజాతి పద్య లక్షణములు) - 2 మార్కులు

(ఎ) అలంకారములు (అర్థాలంకారమును గుర్తించుట/శబ్దాలంకార లక్షణములు) - 2 మార్కులు

మొత్తము - 10 మార్కులు

## (విభాగము V : లేఖన నైపుణ్యాలు)

Q.5 (అ) లేఖ - 5 మార్కులు

(1) అనధికార లేఖ **(లేదా)** (2) అధికార లేఖ (100 - 120 పదముల వరకు)

(ఇ) అంశాల ఆధారంగా కథ (100-120 పదములు) (story-writing based on points) - 5 మార్కులు

(ఉ) అంశాల ఆధారంగా నివేదిక (Report writing based on points) (100-120 పదముల వరకు)- 5 మార్కులు

మొత్తము - 15 మార్కులు

Q.6 కింది వాటికి సూచనానుసారం రాయండి: - 3 x 5 =15 మార్కులు

(అ) సామెత (Explanation of proverb) (రెండింటిలో ఒక దానికి వివరణ) (100-120 పదముల వరకు)

(ఇ) అపరిచిత గద్యము - 5 ప్రశ్నలు తయారుచేయడం. (Unseen passage to make 5 Questions)

(ఉ) అంశాల ఆధారంగా వ్యాసము (100-120 పదముల వరకు) (Essay writing based on points)

(ఋ) సంక్షిప్తీకరణ: (Precis-wirting) (గద్య సారాంశమును మూడవ వంతునకు కుదించి రాయుట)

(ఎ) అంశాల ఆధారంగా ఉపన్యాసము: (100-120 పదముల వరకు) (Speach based on points)

గమనిక: 6వ ప్రశ్నలో 5 కృత్యములను విద్యార్థులకు నేర్పవలయును కాని 'కృత్యపత్రక' యందు ఏవేని మూడు కృత్యములను మాత్రమే ఇవ్వవలయును.

Prose - 20 Marks

Poetry - 16 Marks

Rapid Reading - 04 Marks

Grammar - 10 Marks

Writing skills - 30 Marks

Total - 80 Marks

# తెలుగు (ప్రథమ భాష) (08)
# [TELUGU (FIRST LANGUAGE) (08)]
# 10వ తరగతి (Std. X)
# నమూనా కృత్యపత్రిక (Specimen Activity sheet)

**Time : 3 hours** **Max. Marks. 80**

## విభాగము I: గద్యభాగము (అవగాహన, వ్యాకరణము మరియు స్వీయవ్యక్తీకరణ)

Q.1 (A) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరో రాయండి. (2)

(1) ''ఈ ప్రాంతమిలాకావడానికి వానల్లేకపోవడమే కారణమా''?

(2) ''మహారణ్యాలన్నీ మన రాకకోసం ఎదురుచూస్తున్నాయి.''

(3) ''ఎందుకిలా జరిగింది?''

(4) ''బాగా సెలవిచ్చారు. సరిగ్గా అదే కారణం.''

''ఇవన్నీ ఏమిటి? అన్నది మబ్బు.

''నీ రాకకోసం ఎదురు చూస్తున్న వారి ఆదుర్దాకు ఇవన్నీ చిహ్నాలు. నిన్ను త్వరగా రమ్మనీ, వర్షంగా కురవమనీ, జనం పాటలు పాడుతున్నారు. కొంత మంది ఈశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నారు. యజ్ఞాలూ, యాగాలూ చేయడం వల్ల, నీ ఆగమనం వేగవంతం అవుతుందనీ, నీ దర్శనం త్వరగా లభిస్తుందనీ, నమ్ముతున్నవారు, ఆ పనులూ చేస్తున్నారు. ఆ పొగల సుడులన్నీ ఆ యజ్ఞ గుండాల నుంచే వస్తున్నాయి.'' అన్నది గాలి.

ఆ మబ్బు – తనను తానొకసారి చూచుకొంది. కిందికి చూసింది!

''ఆ కొండకు ఈ అంచునించి, యోజనాల పర్యంతం విస్తరించిన, ఆకుపచ్చ రంగు – నిజంగా రంగు కాదు – అది మహారణ్యం! ఎన్ని వందల సంవత్సరాల కిందనో, మీవారు దయదలచిన కారణంగా, అక్కడో మహారణ్యం వెలిసింది. ఇన్ని శతాబ్దాలుగానూ మీ వారందరూ ఈ ఆచారాన్ని పాటిస్తూనే ఉన్నారు. సముద్రాల మీంచి, మిమ్మల్ని ఇక్కడికి తీసుకొస్తాం మేము. ఈ పచ్చదనానికీ, చల్లదనానికీ మీరు కరిగి పోతారు. వానయి, కాలువలయి, వాగులయి, ఉపనదులయి, మహానదులయి తిరిగి సముద్రంలోకి చేరుతారు. ఈ మహారణ్యాలన్నీ మనరాకకోసం ఎదురు చూస్తున్నాయి. సాయంవేళకల్లా, మనమక్కడికి చేరుకొంటాం!'' అన్నది గాలి.

వానమబ్బు ముఖం ముడుచుకొంది. తనలో తనే ఏదో గొణుక్కుంది.

''మరి–మనకు కుడివేపుగా ఉన్న ప్రాంతాలన్నీ ఎర్రగా ఉన్నాయేం? దుమ్ము దుమ్ముగా ఉన్నాయేం? ఎండిపోయి ఉన్నాయేం? నెర్రలిచ్చి ఉన్నాయేం? ఎందుకిలా జరిగింది?'' అన్నది వానమబ్బు.

''చాలా సంవత్సరాలుగా ఇక్కడ వానల్లేవు. వానల్లేని కారణంగా పచ్చని మొక్కలు లేవు. తాగడానికి కూడా నీళ్ళు దొరకని ప్రాంతం కిందలెక్క?'' అన్నది గాలి.

''ఈ ప్రాంతమిలా కావడానికి వానల్లేక పోవడమే కారణమా?'' అన్నది మబ్బు.

''బాగా సెలవిచ్చారు. సరిగ్గా అదేకారణం?'' అన్నది గాలి.

మబ్బు – ఆ కింది వేపుకు చూస్తూ అక్కడ నిలబడింది.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) పొగలసుడులన్నీ, ఆ యజ్ఞ గుండాల నుంచి వస్తున్నాయి. ( )

(2) ఆకుపచ్చ రంగు – నిజంగా రంగు. ( )

(3) వాన మబ్బు ముఖం వికసించింది. ( )

(4) వానల్లేని కారణంగా పచ్చని మొక్కలు లేవు. ( )

(ఉ) కింది వాక్యంలోని భాషా భాగములు గుర్తించి రాయండి: (2)

సాయంవేళకల్లా మనము అక్కడికి చేరుకుంటాము.

మనము = [ ]  చేరుకుంటాము = [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

మహారణ్యాలు పచ్చగా వందల సంవత్సరాలు నిలిచి వుండటానికి కారణాన్ని వ్యక్తీకరించండి.

(B) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)

(వడికి, కప్పు, కృష్ణమ్మ, లంగర్లు, గుండె)

(1) తెల తెల వారుతుంటే ______________ ప్రళయరూపం కన్పించింది.

(2) క్షణంలో ఓ ______________ నీళ్ళలో కలిసిపోయింది.

(3) సాయానికి ఎవరైనా వెళ్తే ఆ ______________ తిరిగి రాలేరు.

(4) లాంచీలు ______________ లాగేసుకొని ఎటోపడిపోయాయి.

ఇంకా తెల్లార లేదు. దొడ్లల్లో హోరు, ఊళ్ళో హోరు. ఉన్నట్టుండి కృష్ణ పొంగింది. రాత్రికిరాత్రి వరదొచ్చింది. ప్రళయంగా పొంగింది. ఆ మసక వెల్తుర్లో కృష్ణ గర్జిస్తూ ఇంకా పొంగుతోంది. దోడ్లల్లో నడుమెత్తు నీళ్ళు వచ్చేశాయి. జనం గోల, హడావుడి, తోసుకోటాలు, మట్టిగోడలు విరిగిపడిపోతున్నాయి. గుడిపక్క వీధిలో ఉన్న ఇళ్ళు ఎత్తు మీద ఉన్నా దొడ్లో సామానంతా రాత్రికిరాత్రే కృష్ణలో కలిసిపోయింది.

పల్లెపీధి, మూడొంతులు, మునిగిపోయింది!

మిట్టమీదికి నీళ్ళెక్కుతున్నాయి!

యానాదుల గుడిసెలు ఎగిరిపోయాయి!

కొట్టాల్లో పశువులు కట్టుగొయ్యల్తో సహా కృష్ణలో కలిసిపోయాయి!

రేవులో పడవలు గల్లంతు!

లాంచీలు లంగర్లు లాగేసుకొని ఎటో పడిపోయాయి!

తెలతెలవారుతుంటే కృష్ణమ్మ ప్రళయరూపం కన్పించింది.

ఈ భూమిని మింగేద్దామన్నంత కోపంతో పొంగుతోంది. అవతలొడ్డు కానటంలేదు. ఎదురుగా జనసముద్రం, ఎగిరెగిరి పడ్తున్న అలలు. ఆ మహాప్రవాహం మధ్యలో కొట్టుకుపోతున్న ఇళ్ళకప్పులు. క్షణంలో ఓ కప్పు నీళ్ళలో కలిసిపోయింది. 'మొరలెత్తి అంబా అని అరుస్తున్న

పశువులు కొట్టుకుపోతున్నాయి, మోరలు మునిగిపోతున్నాయి. ఆ వడిలో కొమ్ములు మునిగిపోతున్నాయి. కొట్టుకొస్తున్న దుంగలు, కలప. ఓ దుంగ మీద వూరకుక్కొకటి దీనంగా మొరుగుతోంది రక్షించమని. ఆ వేగానికి దుంగ మెలికలు తిరుగుతుంటే తనూ గరిగిర తిరుగుతూ కాళ్ళు నిలదొక్కుకుంటోంది. ప్రాణభయంతో ఉన్న కుక్క అంతలో ప్రవాహం మధ్యనుంచి ఓ మనిషి కేక "దేవుడోయ్! రచ్చించండో" అని గుండెలు చీల్చుకుపోయే కేక. క్షణంలో ఆ కేక దూరమైంది. మనిషి కన్పించలేదు. ఎవరూ ఏంచెయ్యలేదు. సాయానికి ఎవరైనా వెళ్తే ఆ వడికి తిరిగిరాలేరు. నిస్సహాయంగా ఆ భీభత్స భయానక దృశ్యాన్ని చూస్తున్నారు వొడ్డున నుంచున్న జనమంతా. అందరి గుండెల్లో భయం.

ఇళ్ళ ముందుకు నీళ్ళు రావడంతో పిల్లలంతా కాగితం పడవలాట లాడుకుంటున్నారు. పడవలు చేసి పెట్టమని పెద్దల్ని వేధిస్తున్నారు. స్కూలు పిల్లలు గోడమీద బొగ్గుగీతలు గీసి క్షణక్షణం పెరుగుతున్న నీటిమట్టాన్ని కొలుస్తున్నారు.

(ఇ) కింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చి రాయండి: (2)

(1) అందరి గుండెల్లో భయం.

(2) మిట్టమీదికి నీళ్ళెక్కుతున్నాయి!

(3) పిల్లలంతా కాగితం పడవలాటలాడుకుంటున్నారు.

(4) దొడ్లల్లో నడుమెత్తు నీళ్ళు వచ్చేశాయి.

(ఉ) కింది పదాలను మీ సొంత వాక్యములలో ఉపయోగించి రాయండి: (2)

(1) ప్రళయ రూపం = ______________________

(2) భయానక దృశ్యం = ______________________

(ఋ) స్వీయస్పందన: (2)

కృష్ణమ్మ ప్రళయరూపాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

(C) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలకు సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి: (2)

(1) అణాకి ______________ చేసే ప్లీడర్లు చాలామందున్నారు.

(అ) కాణీకి (ఆ) బేడకీ

(ఇ) అర్థణాకీ (ఈ) పావలాకి

(2) చేతిలోని కాగితాల కట్టను ______________ మీదికి విసిరి పక్కకి చూశారు.

(అ) కుర్చీ (ఆ) మంచం

(ఇ) బల్ల (ఈ) సోఫా

(3) నువ్వింకా ______________ చేయలేదని కూడా నీకు తెలుసా?

(అ) టిఫిన్ (ఆ) స్నానము (ఇ)

భోజనము (ఈ) వ్యాయామం

(4) డబ్బుకోసం మరి నేను ______________ కదమ్మా?

(అ) కష్టపడాలి (ఆ) సుఖపడాలి

(ఇ) పని చేయాలి (ఈ) సంతోషపడాలి.

మొత్తము వెయ్యి రూపాయలకు తగ్గించేదేమీ లేదన్నారు శ్రీకంఠరావుగారు. తనకి ఎనిమిది వందలు, తన జూనియర్‌కి రెండు వందలు. 'ఇష్టమైతే చేయించుకోమను లేకపోతే పొమ్మను అణాకీ, బేడకీ చేసే ప్లీడర్లు చాలా మందున్నారు. ఎవడి దగ్గరికో ఒకడి దగ్గరకి పొమ్మని చెప్పు' అన్నారు శ్రీకంఠరావుగారు.

'చిత్తం అలాగే చెప్తాను' అని నడవలోకి వెళ్ళాడు రావుగారి ముసలి గుమస్తా.

రాత్రి పది గంటలయింది. రావుగారు చేతిలోని కాగితాల కట్టని బల్ల మీదికి విసిరి పక్కకి చూశారు.

పక్కన కుర్చీలో ఓ పదహారేళ్ళ ఆడపిల్ల కూర్చుని వుంది. 'ఏం చిన్నారీ, పడుకోకుండా ఇక్కడ కూర్చున్నావేం? ఎంత రాత్రయిందో తెలుసా? అని ఆ అమ్మాయిని అడిగారు రావుగారు.

ఇప్పుడు రాత్రి పది గంటలయిందని నీకు తెలుసా నాన్నా? నువ్వింకా భోజనం చెయ్యలేదని కూడా నీకు తెలుసా? అని ఎదురు ప్రశ్న వేసింది చిన్నారి. ఆమె పేరు లక్ష్మి. డబ్బు కోసం మరి నేను కష్టపడాలికదమ్మా? అన్నారు రావుగారు. అంతలో ఆ గదిలోకి ఒక ఇరవయ్యేళ్ళ యువకుడూ, ఓ నలభయ్యేళ్ళ ఆడమనిషీ వచ్చి రావుగారికి నమస్కరించి నిలుచున్నారు.

| | | |
|---|---|---|
| (ఇ) | స్వీయవ్యక్తీకరణ:<br>రావుగారు రాత్రి పదింటిదాక భోజనానికి రాకపోవటానికి గల కారణం 8-10 వాక్యాల్లో రాయండి. | (2) |

## (విభాగము II : పద్య భాగము)

Q.2 (A) కింది పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

| | | | |
|---|---|---|---|
| (అ) | కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి. | | (2) |
| (1) | అడవి జంతు సమూహమిదె కల్పించుట కేగుదెంచె. | ( ) | |
| (2) | నిత్య యొక్క మృగంబు నీకు ఁగట్టడ ఁగాఁగ ప్రీతి నాహారంబు పెట్టగలము. | ( ) | |
| (3) | సకల జంతువులకు 'నట్లకాదని' మభయమొసంగె. | ( ) | |
| (4) | ఉదయ మయ్యెడి కొలఁదిన నొకటిఁ 'బంపనది భుజించి వ్యాఘ్రము ముదముఁబొందె. | ( ) | |

'అవధరింపు మృగేంద్ర! యడవి జంతు సమూహ
మిదె విన్నపంబున కేఁగుదెంచె
నెట్లన్న నిన్నింటి నెసరేఁగి యొక్కటఁ
జలపట్టి యొకనాఁటఁ జంపనేల?
నిత్య మొక్కమృగంబు నీకుఁ గట్టడఁగాఁగఁ
బ్రీతి నాహారంబు పెట్టగలము,
సమ్మతింపు' మనిన సకల జంతువులకు
'నట్ల కానిమ్మ'ని యభయ మొసఁగి

యనుప నది వోయి, నిత్యకృత్యంబుగాఁగఁ
నుదయ మయ్యెడి కొలఁదిన నొకటిఁ బంప
నది భుజించి హర్యక్షము ముదముఁబొందు
నీవిధంబునఁ జిరకాల మేఁగునంత.

పులి, కోలుకాఁడు గావున,
నలయక వరుసెఱిఁగి వాని ననుపఁగ నొకనాఁ
డొలిసి యొక చెవులపోతుకుఁ
గులయఁగ నిలువరుస యనుచు గ్రక్కనఁ జెప్పన్.

(ఇ) కింది ఖాళీలను సరియగు పదాలతో పూరించండి: (2)

(1) వనమందలి మృగంబులు ______________ కడకు జనెను.

(అ) పులి (ఆ) కుందేలు
(ఇ) మృగేంద్రుని (ఈ) వృషభం

(2) నిత్యమొక్క ______________ ప్రీతి ఆహారంబు పెట్టగలము.

(అ) మృగంబు (ఆ) పక్షి
(ఇ) ప్రాణి (ఈ) జలచరము

(3) ______________ కోలుకాడు

(అ) కుందేలు (ఆ) పులి
(ఇ) నక్క (ఈ) సింహము

(4) అది భుజించి ______________ ముదముఁబొందు

(అ) నక్క (ఆ) హర్యక్షము
(ఇ) చెవులపోతు (ఈ) పులి

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థక పదాలు రాయండి. (2)

(1) సమ్మతి x [ ] (2) ముదము x [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

మృగరాజుతో జంతువులు ఏ ఒడంబడిక చేసుకున్నవో రాయండి.

(B) కింది పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

(అ) కింది అల్లికను పూర్తి చేయండి. (2)



స్వార్థముతోడ మానవుడ! పబ్బములన్ గడుపంగ జూచి నీ
వార్థిక లాభముల్ గొని జనావళి స్వాస్థ్యములన్ పణంబుగా
వ్యర్థ పదార్థముల్ విడచి పావన గౌతమి గర్భకోశమున్
తీర్థము కల్మషంబుగ విధించెదు వ్యాధి నిరూఢ లోకమున్

పొలముల్ బీడుగ మారి పండుకునికిన్ భోజ్యంబు పూజ్యంబుగాన్
జలలేశంబులు, కాల్వలున్, చెఱువులున్ సంపూర్ణ కాలుష్యమై
జలమున్ కూడును లేమిచేత బ్రతుకున్ సాగింప యత్నించు కొ
య్యలు రైతన్నలు, హేతుభూతములు కర్మాగార కాలుష్యముల్

(ఇ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి. (2)

(కర్మాగార, పబ్బములన్, కాలుష్యమై, బీడు, కాల్వలు)

(1) స్వార్థముతోడ మానవుడ! ________________ గడుపంగ జూచి.

(2) పొలముల్ ________________ గ మారి పండ కునికిన్.

(3) కాల్వలున్, చెఱువులున్ సంపూర్ణ ________________ జలమున్ కూడును.

(4) హేతు భూతములు ________________ కాలుష్యముల్.

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి. (2)

(1) కల్మషము = ☐ (2) లేమి = ☐

(ఋ) స్వీయవ్యక్తీకరణ : (2)

"స్వార్థముతోడ ................" అన్న పద్యభావాన్ని రాయండి.

## (విభాగము III : ఉపవాచకం)

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి.

(అ) కింది వాటిని జతపరచండి: (2)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) దేశంలోని స్త్రీలు | (________________) | (అ) భావనాపటిమకు, ధైర్యానికి నిదర్శనాలు |
| (2) ఆమెలోతైన ఆలోచనలు | (________________) | (ఆ) ఆమెకెప్పుడూ ఋణపడి ఉంటారు. |
| (3) మహాత్మాపులే వెలిగించిన | (________________) | (ఇ) ఆలోచనాపరురాలైన స్త్రీ |
| (4) సావిత్రీబాయీ | (________________) | (ఈ) జ్ఞానజ్యోతి సావిత్రీ బాయీ పులే |

సావిత్రీ బాయీ కేవలం మంచి ఉపాధ్యాయిని, సమాజ సేవిక మాత్రమే కాదు మంచి కవయిత్రి కూడా! సమాజంలోని పీడిత, అణగారిన వర్గాలపట్ల అపారమైన సానుభూతి, జీవన పోరాటంలో గెలుపు ఆమె కవితల్లో కనిపించేవి. ఆమె రాసిన ఆరు పుస్తకాలు ప్రచురితమయ్యాయి. అందులో రెండు కావ్యాలు ఉన్నాయి. సావిత్రీ బాయీ ఆలోచనా పరురాలైన స్త్రీ, తన ఆలోచనలనూ, అభిప్రాయాలను, ఆమె అక్షరబద్ధం చేసింది. ఈ ఆలోచనలు లోతైన ఆమె భావనా పటిమకు, ధైర్యానికి నిదర్శనాలు. జ్యోతిబా పులే మరణించాక సత్యశోధక సమాజ్ సంస్థను

దిగ్విజయంగా నడిపించిన నాయకురాలు ఆమె. మహాత్మ ఫులే వెలిగించిన జ్ఞానజ్యోతి సావిత్రీ బాయీ ఫులే. ఫులే లాగే ఎన్నో ఉదాత్తమైన ఆలోచనలు, ఆశయాలు కలిగిన సావిత్రీ బాయీఫులే తన రచనల్లో మహిళాభ్యున్నతి, సామాజిక రుగ్మతలు, దళితుల సమస్యల గురించి వివరించింది. సావిత్రీ బాయీ ఎవరికీ వ్యతిరేకంగా కాకుండా సమస్త కులాలకు చెందిన మహిళల కోసం, వంచితులు, పీడితుల కోసం, వారికి అధికారం, గౌరవం, ఇప్పించేందుకు మాత్రమే తన కలానికి పదును పెట్టింది. అందుకే దేశంలోని స్త్రీలు, వంచితులు, ఆమెకెప్పుడూ రుణపడి ఉంటారు. నిజానికి ఆమె గొప్ప సంఘ సంస్కర్త.

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)
సావిత్రీ బాయీ సేవారంగంలో సాధించిన ప్రగతిని మీ సొంత మాటల్లో వ్యక్తీకరించండి.

## (విభాగము IV : వ్యాకరణము)

Q.4 (అ) కింది ఏవేని రెండు వాక్యములను సామాన్య/సంయుక్త వాక్యములుగా గుర్తించి రాయండి: (2)

(1) పగటి వేషాలు ప్రజల ఆశలకు, ఆశయాలకు దర్పణంగా ప్రచారం పొందాయి. [ ]

(2) వాన మబ్బు ముఖం ముడుచుకుంది. [ ]

(3) ప్రతి కళకు ఒక చరిత్ర, ఒక ప్రత్యేకత ఉంది. [ ]

(ఇ) కింది పదములలో రెండింటిని విడదీసి, సంధి పేర్లను రాయండి. (2)

| | | విడదీసి రాయుట | సంధి పేరు |
|---|---|---|---|
| (1) | పురుషోత్తముడు : | __________ | __________ |
| (2) | మహారణ్యము : | __________ | __________ |
| (3) | ఇట్లనియె : | __________ | __________ |

(ఉ) కింది పదములలో రెండింటికి విగ్రహ వాక్యం రాసి, సమాసమును పేర్కొనండి. (2)

| | | విగ్రహ వాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| (1) | నాల్గు మాటలు : | __________ | __________ |
| (2) | కోడికూత : | __________ | __________ |
| (3) | మధురగానం : | __________ | __________ |

(ఋ) కింది పద్య పాదాన్ని గణవిభజన చేసి, యతిస్థానం గుర్తించి, అది ఏ పద్య పాదమునకు చెందినదో రాయండి. (2)

కినియకచిత్తగింపు మొకకీడునునాదెసలేదు, నేఁడునూ

**(లేదా)**

సీసపద్య లక్షణాలు రాయండి.

(ఎ) కింది వాక్యమందలి అలంకారమును పేర్కొనండి. (2)
''మద్దిచెట్లను తామరతూండ్లవలె పెళ్ళగించినది''.

**(లేదా)**

అంత్యానుప్రాసాలంకార లక్షణాలు రాయండి.

## (విభాగము V : లేఖన నైపుణ్యాలు)

Q.5 (అ) (1) నీవు చూసిన ప్రదేశం గురించి స్నేహితునికి/స్నేహితురాలికి లేఖ రాయండి. (5)

**(లేదా)**

(2) మీ ఇంట్లో జరిగిన దొంగతనం గురించి తెలుపుతూ పోలీస్ ఇన్‌స్పెక్టర్, బుధవార్‌పేట పోలీస్ స్టేషన్, పుణె (మహారాష్ట్ర) వారికి ఫిర్యాదు రాయండి.

(ఇ) దిగువనీయబడిన అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పండి: (5)

అడవిలో ______ నక్క ______ ఆకలి వేసింది ______ అంతా వెతికి ______ దొరకలేదు ______ ఎత్తుగా ______ ద్రాక్షపందిరి ______ గుత్తులు, గుత్తులు ______ ప్రాణం లేచి ______ పందిరి క్రిందికి ______ అందలేదు ______ ఎగిరి ఎగిరి ______ అందుకోలేక అలసి పోయి ______ పుల్లగా ఉంటాయి ______ నీతి.

(ఉ) మీ ప్రాంతంలో జరిగిన మేళ (జాతర) గురించి కింది అంశాల ఆధారంగా నివేదిక రాయండి. (5)

**ఆనంద మేళ**

తేది : 10/01/2016

సమయం : సాయంత్రం 4 గంటల నుండి

వేదిక : శివాజీ పార్కు

ముఖ్య అతిథి : మేయర్ రమాకాంత్ పాటిల్

గౌరవ అతిథి : శ్రీమతి శోభా పవార్

ప్రత్యేక ఆకర్షణ : గాలి పటాల ఎగురవేత పోటీలు, రకరకాల ఆటలు, తినుబండారాల దుకాణాలు.

Q.6 (అ) కింది సామెతలలో ఒక దానిని 100-120 పదములతో వివరించండి. (5)

(1) ''ఆరోగ్యమే మహాభాగ్యం''. (2) ''దురాశ దుఃఖానికి చేటు''.

(ఇ) కింది గద్యమును చదివి, ఐదు ప్రశ్నలను తయారు చేయండి. (5)

ఒక తోటలో చీమ, గొల్లభామ నివసిస్తూ వుండేవి. చీమ ఆహారం కోసం ఎప్పుడూ కష్టపడుతూవుండేది. ఎక్కడ ఏ తినుబండారం దొరికినా దాన్ని తన పుట్టలో దాచుకొంటూ వుండేది. అది చూసి గొల్లభామ ''ఎందుకలా రోజంతా కష్టపడతావు? నన్ను చూడు నేను ఎంత ఆనందంగా ఉన్నానో'' - అని వేళాకోళం చేసేది. చీమ పట్టించుకోకుండా తన పని తాను చేసుకునేది.

ఇంతలో వానాకాలం వచ్చింది. జోరుగా వర్షాలు కురవటంతో గొల్లభామకు ఎక్కడా ఆహారం దొరకలేదు. చీమ మాత్రం తన పుట్టలో హాయిగా ఉంది. ఎందుకంటే వర్షాకాలం వస్తుందన్న ముందుచూపుతో చీమ కొంత ఆహారాన్ని తన పుట్టలో దాచుకుంది.

గొల్లభామకు తిండి దొరక్క చాలా ఆకలి వేసింది. అది చీమ దగ్గరికి వచ్చి ''చాలా అకలిగా వుంది. తినటానికి ఏమయినా పెట్టవా?''- అని ప్రాధేయపడింది. చీమ దానిపై జాలిపడి తన వద్ద నున్న కొన్ని తిండిగింజలు గొల్లభామకు ఇచ్చింది. దాని ఆకలి తీరాక, ఇన్నాళ్లూ నేను ఆహారం సమకూర్చుకుంటుంటే హేళన చేశావు. అదే ఇప్పుడు ఎలా పనికి వచ్చిందో చూశావా అంది చీమ. గొల్లభామ తన తప్పు తెలుసుకొని చీమను క్షమించమని వేడుకుంది.

ప్రశ్నలు : (1) ______________________________

(2) ______________________________

(3) ______________________________

(4) ______________________________

(5) ______________________________

(ఉ) కింది అంశాల ఆధారంగా 100-120 పదాల వ్యాసం రాయండి: (5)

హోళి పండుగ

ఎందుకు జరుపుకుంటారు

ఎలా జరుపుకుంటారు

జాగ్రత్తలు